# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 19 నవంబర్ 2023 | పేజీలు: 10




## దండు మైసమ్మ వద్ద కొబ్బరికాయల వేలం పాట



**ఆత్మకూర్ ఎస్..మనం న్యూస్** మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయం వద్ద శనివారం కొబ్బరికాయలు పూజ సామాగ్రి వేలం పాటలు నిర్వహించారు. కొబ్బరికాయలు వేలాన్ని నెమ్మీకల్ కు చెందిన బిజీగే సైదులు 10.07 లక్షలకు దక్కించుకోగా, లడ్డు పులిహోరవెలాన్ని 1.70 లక్షలకు అదే గ్రామానికి చెందిన సైదులు దక్కించుకున్నారు. పూజా సామాగ్రి వేలం సరియగు పాట రాకపోవడంతో వాయిదావేసినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఎండో మెంట్ ఇన్స్పెక్టర్ రమేష్ ,ఈవో కుశలయ్య సర్పంచ్ దావీదు, ఎంపీటీసీ ముత్తయ్య ఉప సర్పంచ్ ఉపేందర్ సిబ్బంది నగేష్, సైదులు, శ్రీనివాస్, రమేష్ స్టాలిన్,వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నువ్వు నిజాం చక్రవర్తివా...

- తెలంగాణ రాష్ట్రం నీ జాగీర...
- నీ జీవితం మొత్తం తప్పులే...
- ఈ ఎన్నికల్లో ప్రజలు నిన్ను సాగనంపుతారు...
- వలిగొండలో నిర్వహించిన రోడ్ షోలో స్టార్ క్యాంపెనర్ ఈటెల రాజేందర్



**వలిగొండ, నవంబర్ 18 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసిఆర్ నువ్వు ఏమైనా నిజాం చక్రవర్తివా, తెలంగాణ రాష్ట్రం నీ జాగిర అంటూ ఈ ఎన్నికల్లో నీవు ఎన్ని కుట్రలు పన్నిన తెలంగాణ ప్రజలు నిన్ను ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ స్టార్ క్యాంపెనర్, బిజెపి రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్ ముఖ్యమంత్రి కేసిఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం సాయంత్రం భువనగిరి నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, ఈ అబద్దాల ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా ఇలాంటి వారిని తెలంగాణ పొలిమేర దాటే వరకు తరిమివేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గజకర్ణ గోకర్ణ టక్కు టమారాలకి కేరాఫ్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన విమర్శాస్త్రాలు సంధించారు. గత ఉప ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు నియోజకవర్గంలో దళిత బంధు, బీసీ బంధు, గొల్ల కురుమలకు ఒక లక్ష ఇరవై ఐదు వేలు, ఇంకా ఎన్నో ప్రయోగాలు చేసి కుటిల నీతిని ప్రదర్శించాడని, ఆయన ఎన్ని ఎత్తుగడలు వేసినా హుజురాబాద్ ప్రజలు నాకే **మిగతా 2లో...**

### తెలంగాణలో కాంగ్రెస్ 70కి పైగా స్థానాలు
# గెలుస్తాం

- ప్రజలకిచ్చన హామీలన్ని 100శాతం అమలు చేస్తాం
- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు



**హుజూర్‌నగర్,నవంబర్18,మనంన్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 70కి పైగా స్థానాల్లో గెలిచి అదికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గొట్టే వెంకటరామయ్య తన అనుచరులు, వివిధ పార్టీలకు చెందిన కుటుంబాలు శనివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ హయాంలో జరిగింది ఏమి లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం యాదవ్‌లను గొర్రెల పంపిణీ పథకం పేరుతో మోసం చేసిందన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రవైట్ భూములు, లే ఆవుట్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని, గంజాయి దందా విచ్చలవిడిగా చేపడుతున్నారని వీటిపై ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల అగడాలకు ప్రజలు వచ్చే ఎన్నికలలో**మిగతా 2లో...**

# ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం



- కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సిఎన్ మహేశ్వరన్

**భువనగిరి, నవంబర్ 18 (మనం న్యూస్):** పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికలలో మైకో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.ఎన్. మహేశ్వరన్ అన్నారు. శనివారం నాడు జిల్లా కలెక్టరేటు కార్యాలయం లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగే ఎన్నికలలో మైకో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, పోలింగ్ కేంద్రాలలో ప్రతి అంశాన్ని పరిశీలించాలని, పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు అన్ని సంఘటనలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల నిర్వహణ కోసం బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ శాఖలకు చెందిన 197 మందిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని, శిక్షణ తరువాత మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని, తమ నివేదికలను సకాలంలో జనరల్ అబ్జర్వర్ కు సమర్పించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ కు కళ్లు, చెవులు వంటి వారని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందని, మాక్ పోలింగ్ పరిశీలించాలని, పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ సకాలంలో జరిగేలా చూడాలని, అభ్యర్థికి ఒక పోలింగ్ ఎజెంటును మాత్రమే అనుమతించాలని, ఓటర్లు వరుస క్రమంలో వెళ్లి ఓటు వేసేలా చూడాలని, పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు జరుగకుండా చూడాలని, దివ్యాంగ ఓటర్లు నిబంధనల ప్రకారం ఓటు వేసేలా చూడాలని, టెండరు ఓటింగ్ పట్ల నిబంధనలు పాటించేలా చూడాలని, ఉదయం పోలింగ్ ప్రారంభం అయినప్పటి నుండి సాయంత్రం పోలింగ్ అయిపోయి సీల్ అయ్యేంతవరకు జరిగే పనులను చెక్ లిస్టు రూపంలో జనరల్ అబ్జర్వర్ కు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ. భాస్కరరావు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా లెవల్ మాస్టర్ ట్రైనర్ హరినాథరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలాగైనా కుట్రలు చేసి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది



- కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ఉత్త హంభక్ మ్యానిఫెస్టో
- సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది
- అభివృద్ధి నిరోధకమైన పార్టీ కాంగ్రెస్
- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి

**నల్గొండ నవంబర్ 17 (మనం ప్రతినిధి)** ఎలాగైనా కుట్రలు చేసి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్న అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం పటంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. డిక్లరేషన్ లు అంటూ అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ **మిగతా 2లో...**

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిబంధనల మేరకే ఖర్చు చేయాలి

- నియోజవర్గ వ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్



**హుజూర్‌నగర్,నవంబర్18,మనంన్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఖర్చుల వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేసి సంబంధిత అదికారులకు పంపాలని హుజూర్‌నగర్ నియోజవర్గ వ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ అన్నారు. శనివారం సీపీఎం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల నియామవళి మేరకు అభ్యర్థులు ఎంతమేర ఖర్చు చేయాలని నిబంధన ఉందని అంతకు మించకూడదని ప్రతి రోజు ఎంత **మిగతా 2లో...**

c m y k

## ఎలాగైనా కుట్రలు చేసి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

మభ్య పెడుతుంది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ 1 స్థానంలో నిలిచింది అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తెలంగాణలో ప్రకటించిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు అన్నారు. కేసీఆర్ మీద అక్కసు వెళ్లగక్కడం ఒక్కటే కాంగ్రెస్ పని,ఖర్గే లాంటి డమ్మీ వాళ్ళను ముందు పెట్టి కుటుంభ పాలన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.అభివృద్ధి నిరోధక పార్టీ కాంగ్రెస్ పార్టీ . మత కల్లోలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రం అగమ్యగోచరంగా తయారవుతుంది.మోడీ అమిత్ షా లు తెలంగాణ పై విషం చిమ్మితున్నారు.మాదిగ వర్గీకరణ కోసం బి ఆర్ యస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ పట్టించుకోలేదు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదు. నకిరేకల్ లో ఓ దళిత ఎమ్మెల్యేను ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు కోమటిరెడ్డి బ్రదర్స్. ఇది మంచి పద్ధతి కాదు.ఎన్నో సార్లు చిత్తుచిత్తుగా ఓడిపోయారు కోమటిరెడ్డి బ్రదర్స్.ప్రత్యర్థులపై దాడులు చేస్తూ కోమటిరెడ్డి అన్నదమ్ములు రాజకీయాలను భ్రష్టు పట్టించారు అన్నారు.కోమటిరెడ్డి సోదరులు ఉత్తర కుమారులు. ఇద్దరు కూడా ఓడిపోతారు ఈ ఎన్నికల్లో అని ఎద్దేవా చేశారు.కోమటిరెడ్డి సోదరులు జిల్లాలో రాజకీయాలను కలుషితం చేస్తున్నారు. కేంద్రం పగ పట్టి బి ఆర్ యస్ నాయకులపై, వారి అనుచరులపై ఐటి దాడులు చెపిస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు అన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిబంధనల మేరకే ఖర్చు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు చేస్తున్నారు అనే విషయం రిజిస్టర్లో పొందుపర్చాలన్నారు. అదే విధంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరి పైనైనా క్రిమినల్ కేసులు ఉన్నట్లు అయితే వారు తప్పనిసరిగా టీవీ, పత్రికలలో మూడు సార్లు తమపై నమోదు అయిన కేసుల వివరాలు తెలుపుతూ ప్రకటన ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, సిబ్బంది కృష్ణ పాల్గొన్నారు. ఈవీఎంలపై అవగాహణ... ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం పోటీ చేస్తున్న అభ్యర్థులు, అబ్జర్వర్ల సమక్షంలో 2వ సారి రాండమైజేషన్ నిర్వహించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు రాండమైజేషన్ ప్రక్రియలో ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ కౌశిగన్, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, కలెక్టర్‌హెచ్‌హెచ్‌పీ రఘు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## మైహోం పరిశ్రమలో స్వచ్ఛత వారోత్సవాలు



**మేళ్ళచెర్వు,నవంబర్18,(మనంన్యూస్):** మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమ పరిధిలోని చౌటపల్లి, వేపలమాధారం మైన్స్‌లలో శనివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ ఆదేశాల మేరకు పరిశ్రమలో స్వచ్ఛత పక్షం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటామన్నారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు మైహోం పరిశ్రమ ఎల్లప్పుడు ముందుంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జీఎం.శ్రీనివాస్‌రావు, డీజీఎం. అప్పలరాజు, సూర్యనారాయణరాజు, మైన్స్ ఉద్యోగులు, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ 70కి పైగా స్థానాలు గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అడ్డకట్టవేస్తారని కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ



చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఈడుపుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వెలిదండ సరితవీరారెడ్డి,వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్యయాదవ్, కోడి ఉపేందర్, పాశం రామరాజు, యడ్ల విజయ్, కోలపూడి యోహాన్, ఎంఏ. మజీద్, పాల్గొన్నారు.

# కేసీఆర్ నువ్వు నిజాం చక్రవర్తివా...

(మొదటి పేజీ తరువాయి)

పట్టం కట్టారని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలను గెలుచుకొని డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చి పదేళ్లు గడిచిన ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూములు మంజూరు చేయలేదని ఆయన ధ్వజమెత్తారు. పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ఆయన సొంత ప్రయోజనాల కోసం నాణ్యత లేని ప్రాజెక్టులను నిర్మించి కోట్ల రూపాయలను దోచుకున్నాడని ఈటల రాజేందర్ కేసీఆర్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి ఇలాంటి పథకాలని కేసిఆర్ జేబులో నుండి ఇవ్వడం లేదని ఇవన్నీ ప్రజల సొమ్మేనని ఆయన అన్నారు. అంతేగాక మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి పుట్టిన బిడ్డపైన కూడా ఒక లక్ష 25 వేల చొప్పున అప్పులు చేసి పెట్టాడని ఆయన అన్నారు. అదేవిధంగా హైదరాబాదులో ఒక్క ఎకరం 100 కోట్ల చొప్పున అమ్మి ప్రజల ఖజానాను పక్కదారి పట్టించాడని ఆయన ఆరోపించారు. అంతేగాక కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లు పాలించి ఏం సాధించారని,



మేము తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీని ఎన్నడు కూడా అధికారంలోకి రానివ్వమని ఆయన కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో బిజెపికి అధికారమిస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని ప్రధానమంత్రి మోడీ చెప్పాడని, తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈటెల రాజేందర్ కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ సభలో బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని ఆయన కోరారు. బిజెపి పార్టీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, వలిగొండలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని, ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పరిశ్రమల ఏర్పాటు కూడా కృషి చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమైన రోడ్ షో మెయిన్ సెంటర్ వరకు చేరుకొని అక్కడ కార్నర్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్రావు, వలిగొండ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యండీఆర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**హుజూర్‌నగర్,నవంబర్18,(మనంన్యూస్):** పట్టణంలోని యండీఆర్ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 250మందికి పైగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా తమ అభినయాన్ని ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యండీఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు తమ భవిష్యత్తును ఇటువంటి సమయంలోనే నిర్ణయించుకోవాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంలో యండీఆర్ విద్యాసంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం

### – జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భువనగిరి, నవంబర్ 18 (మనం న్యూస్):** వయోవృద్ధులు, దివ్యాంగులకు ఈనెల 21, 22, 23 తేదీలలో ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ. భాస్కరరావు తెలిపారు. శనివారం నాడు కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులకు హోమ్ ఓటింగ్ ఏర్పాట్లపై నిర్వహించబడిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అందుకోసం 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు భారత ఎన్నికల సంఘం 12డి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంతో ఇంటి వద్ద నుండే హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ నెల 21, 22, 23 తేదీలలో వారితో హోమ్ ఓటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భువనగిరి నియోజక వర్గం నుండి 316 మంది, ఆలేరు నియోజక వర్గం నుండి 309 మంది 12డి ద్వారా హోమ్ ఓటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం నియోజక వర్గానికి 4 టీముల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, మైకో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని, ఉదయం 7 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు హోమ్ ఓటింగ్ షెడ్యూలు వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియపరుస్తారని, అలాగే ఓటర్లుకు బూత్ లెవల్ అధికారుల ద్వారా మీరు వెళ్లే సమయం ముందుగానే తెలియపరచాలని సూచించారు. ఓటింగ్ గోప్యతను కాపాడేలా హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలని, ఓటరు ఏ ఇంటి అడ్రసు ఇచ్చారో ఆ ఇంటికి మాత్రమే హోమ్ ఓటింగ్ కోసం వెళ్లాలని సూచించారు. మీరు వెళ్లినప్పుడు ఒక వేళ ఓటరు ఇంటిలో లేకపోతే మీరు 23 తేదీన తిరిగి రెండవ సారి వస్తామని, అదే చివరి అవకాశమని తెలియచేయాలని, రెండవ సారి వెళ్లినప్పుడు కూడా ఓటరు లేకపోతే అతను ఓటు వేసే అవకాశం కోల్పోతాడని వివరించారు. హోమ్ ఓటింగులో కంపార్టుమెంట్ ఏర్పాటు చేసి ఓటింగ్ గోప్యతను పాటించాలని సూచించారు.

# బిజేపి, బిఆర్ఎస్‌లు ఒక్కటేనన్ని తిరిగి కాంగ్రెస్‌లో వచ్చాను

- కాంగ్రెస్ అధికారలంలోకి వస్తే బీఆర్ఎస్ ముదుముక్కలవుతుంది.
- సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి
- నా బలం బలగం మునుగోడు ప్రజలే..





**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 18, మనం న్యూస్** : మునుగోడు నియోజక వర్గంలో బిజేపి పార్టీకి వున్న 12వేల ఓటు బ్యాంకును 87వేలకు తీసుకేళ్లావాని అందుకు నా బలం బలగం మునుగోడు ప్రజలేనని మునుగోడు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ర్యాలిలో అయనతో పాటు సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డిలు పాల్గోని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు అభివృద్ధి చేందాలనే ముఖ్య ఉదేశంతోనే కాంగ్రెస్ పార్టీ రాజగోపాల్‌రెడ్డిని బలపరిచామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం చేకురే దిశగా గాలులు వీస్తున్నా యన్నారు. రాజగోపాల్‌రెడ్డి బిజేపి పార్టీ నిజస్వరూపాన్ని గుర్తించి బిజేపి, బీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారన్నారు. మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఏ నిర్ణయం తీసుకున్న సంచలనమే నని మునుగోడు ఎమ్మెల్యేగా వున్నప్పుడు రాజీనామా చేసి బిజేపిలకు వెళ్ళి పోటీ చేస్తున్నానంటే ఫామ్ హౌస్‌లో పండుకున్న కేసిఆర్ గడగడలాడిం డన్నారు. మంద్యం కుంభకోణంలో కేసిఆర్ బిడ్డ కవితను కేంద్ర ప్రభుత్వం వదిలేస్తేనే ప్రజలందరు కాంగ్రెస్ వైపు చూసిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నన్ను మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడగోటడం కోసం కమ్యూనిస్టుల కాళ్లు పట్టుకొని నన్ను ఓడకొట్టిన తర్వాత కమ్యూనిష్టులను వదిలేశారన్నారు. కమ్యూనిష్టులను మోసం చేశారని గ్రహించిన కమ్యూనిష్టులు కేసిఆర్‌ను ఓడగోట్టేందుకు తనతో జతకట్టారన్నారు. తనకు వున్న పేరును చూసి ఎదుర్కోలేక నాకున్న మంచి పేరును చూసి ఓర్వలేక అమ్ముడు పోయారని ప్రచారం చేశారన్నారు. అమ్ముడు పోయిన రాజగోపాల్‌రెడ్డి బిజేపి, బీఆర్ఎస్ ఒకటైతేనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు మొఖం ఎక్కడ పెట్టుకుంటారన్నారు. మునుగోడు బీఆర్ఎస్ దుకాణం కాళీ అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే టీఆర్ఎస్ ముదు ముక్కలవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బిసి, ఎస్సీ, ఎస్టీలు ఎవ్వరైనా ముఖ్యమంత్రులు కావచ్చోన్నారు. బీఆర్ఎస్‌లో మాత్రం కేసిఆర్, కేటీఆర్, కేసిఆర్ మనవడు మాత్రమే ముఖ్యమంత్రులు అయితారని అన్నారు.సంవత్సరం కంటే ముందు చలమల్ల కృష్ణారెడ్డి ఎవ్వరికి తెలవదు కాని అయన గెలువకున్న నన్ను ఓడిస్తా అని ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న నిరుద్యోగులకు ఉద్యాగాలు రాలేదని, పేదలకు ఇండ్లు రాలేదని, పేదలకు కష్టాలు తప్ప ఇంకేమిలేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మునుగోడు నియోజక వర్గాన్ని మరో సిరిసిల్ల, సిద్దిపేట కంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇక్కడి పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానన్ని, ప్రతి పేద మహిళలకు రూ.2500, రూ.1200వున్న గ్యాస్ రూ.500, మహిళలందరికి ఆర్టీసి బస్సు ఉచితమని, పేదలకు గృహాలకు ఉచిత కరంటు, రైతులకు రూ.2లక్షల రుణమాఫి ఏక కాలంలో పూర్తి చేస్తామన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది



**కోదాడ, నవంబర్18(మనం,న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మాయమాటలకు గురిచేసి మోసం చేస్తుందని కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునగాల మండల పరిధిలోని మాధవరం, ఈదులవాగుతండ, నెలమర్రి, వెంట్రాంపురం వివిధ గ్రామాల మీదుగా కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందన్నారు. గ్రామాలలో రౌడి రాజకీయాలు చేసింది కాంగ్రెస్ కాదా అన్నారు. పచ్చని సంపారంలో పగలు ద్వేషాలు నింపినది కాంగ్రెస్ ప్రభుత్వామేనని అన్నారు. 60ఏళ్లల్లో జరగని అభివృద్ధి గత పదేళ్లలో జరిగిందన్నారు. ప్రతిదళిత కుటుంబానికి దళిత బంధు వచ్చేవిధంగా చూస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి గృహాలక్ష్మి ద్వారా రేప సంక్రాతికి దగ్గరుండి ముగ్గు పోయిస్తాన్నారు. ఈనెల 30వ తారీకు జరగపోయే ఓట్లనాడు కారు గుర్తుపై ఓటేసి పైన కేసీఆర్‌ను కోదాడలో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎంతో కృషి

– మఠంపల్లి మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

– ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





**మఠంపల్లి, నవంబర్18, (మనంన్యూస్):** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్ళీ తనను గెలిపిస్తాయని నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం అభివృద్ధికి, తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందే అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మఠంపల్లి మండల పరిధిలోని బక్కవంతలు గూడెం, చౌటపల్లి, కొత్తకాల్వపల్లి తండా, జమ్లాతండా, బద్యతండా, బిల్యానాయక్ తండా, కామంచికుంట తండా, చెన్నాయిపాలెం, వర్ధపురం, మంచ్యాతండా, తుమ్మలతండా, లాలితండా, ఔరేనికుంటతండా, సుల్తాన్‌పూర్ తండా, మట్టపల్లి, రామచంద్రాపురం తండా, భీమ్లాతండా, గుర్రంపోడు, కృష్ణాతండా, పెద్దవీడు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివద్దే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వ ర్లు, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఇరుగు పిచ్చయ్యమాదిగ, బానోత్ జగన్‌నాయక్, ముడావత్ పార్వతికొండాsనాయక్, ధరావత్ నవీన్‌నాయక్, ఇస్లావత్ బాలాజీనాయక్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆంజనేయస్వామిలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఊరిబిండి శంకర్



**మాడుగులపల్లి నవంబర్ 17 (మనం ప్రతినిధి):** మాడుగులపల్లి మండల పరిధి కుక్కడం గ్రామానికి చెందిన ఊరిబిండి శంకర్ అయ్యప్ప స్వామి ఆంజనేయస్వామి లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి స్వాములు భక్తులు ఆ హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి మరియు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరం స్వాములు తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



**కోదాడ,నవంబర్ 18(మనం న్యూస్):** పట్టణం లోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయు ల వేషధారణలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈఓగా చిరంజీవి ప్రశస్త, పాఠశాల హెడ్మాస్టర్‌గా చిరంజీవి జహన్నవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు మాట్లాడుతూ ఈ అనుభవంతో భవిష్యత్‌లో ఉపాధ్యాయులై జాతి నిర్మాణంలో భాగ స్వాములమవుతామన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి ఉన్నత విద్య లు అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. సహా పాఠ్య కార్యక్రమాలతో విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్ రాకేష్‌కుమార్



**బీబీనగర్, నవంబర్18, (మనం న్యూస్):** మండలంలోని గూడూరు, జైనపల్లి, కొండమడుగు, మహదేవపూర్, పడమటి సోమారం, వెంకిర్యాల గ్రామాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ రాకేష్ కుమార్ శనివారం తహసీల్దార్ శ్రీధర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం.. కౌన్సిలర్ మంగత నాయక్



**నాగార్జునసాగర్ నవంబర్ 18 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి బిఅరెస్ తోనే సాధ్యమని నందికొండ మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ రమావత్ మంగత నాయక్ అన్నారు.శనివారం రమావత్ మంగ్త నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని 1వ వార్డు నుంచి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీగా కూడా లేని నందికొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడమే కాకుండా అనేక అభివృద్ధి పనులతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.రానున్న ఎన్నికలలో నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి రెండోసారి అసెంబ్లీకి పంపించే వరకు పోరాడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ రమావత నాగ శిరీష మోహన్ నాయక్, మూడో వార్డు అధ్యక్షులు ఊర శ్రీను, 8వ వార్డు ఇన్చార్జి నకేరికంటి సైదులు, రెండవ వార్డ్ ఇంచార్జ్ కట్టబోయిన చంద్రయ్య, నాలుగవ వార్డు మల్లికార్జున్, ఆరో వార్డు కారంపూడి శివ, నిరంజన్,1వ వార్డు అధ్యక్షులు వెంకటి,యూత్ అధ్యక్షులు హర్ష,శివ,వీరయ్య, తదితరులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల్లో కాంగ్రెస్ భాజపా నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదు:ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి నవంబరు 18 (మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ భాజపా నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ద ే వ ర ‌ క ొ ం డ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని తీదేడు (వెంకటం పేట), దేనియ తండా, బోత్య తండా, తిరుమలాపురం, నెల్వలపల్లి , ఉప్పరపల్లి, తదితర గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ రోడ్ షో జోరుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో పలు గ్రామాలకు చెందిన యువకులు యుతులు, మహిళలు స్వచ్ఛందంగా నాయకులు, స్వచ్ఛందంగా తరలివచ్చి రవీంద్ర కుమార్‌కి పూలమా లతో అభినందిస్తున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..... ప్రజా క్షేత్రంలో పదవులు చేపట్టినప్పుడు ఇతర నాయకులు లేనిపోని వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తే ప్రజలందరూ మళ్ళీ ఆశీర్వదించే అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విషయాలలో తలదరుచుకొని మాట్లాడుకోవడం సరికాదన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా దేవరకొండ కిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. సీఎం కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించడం జరిగిందని, ప్రజలు మళ్లీ సీఎం కేసీఆర్ మూడోసారి గెలిపించడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు బీమా రైతు బంధు, మహిళా సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వితంతు పింఛన్, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, పథకాలు ప్రవేశపెట్టి దేశ చరిత్రలో సీఎం కేసీఆర్ అగ్రగామిగా నిలవడం జరిగిందని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ప్రజలు జననిరాజనం చూస్తుంటే విజయోత్సవ సభ మాదిరిగా కనిపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు ప్రవీణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దోంతం చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రావు గెలుపుకై కూరాకుల చినరామయ్య ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం

**-ఉత్సాహంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

**-మహిససురా మర్ధిని ఆశీస్సులతో భాస్కర్ రావు అత్యదిక మెజార్టీ తో గెలవాలి**

**-అభివృద్ధిని చూసి ఓటేయ్యండి**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య**







**అడవిదేవులపల్లి, నవంబర్ 18, (మనం న్యూస్ ):** బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతూ భాస్కర్ రావు గెలుపుకై మండల కేంద్రం లో కూరాకుల చినరామయ్య ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించినారు.మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్ రావు చేసిన అభివృద్ధి చూసి అసెంబ్లీ ఎన్నిక లో మండల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భాస్కర్ రావును ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చేపట్టిన ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో కొలువై ఉన్న మహిశాసు రమర్థిని ఆలయంలో ఎంపీపీ బాలాజీ నాయక్,పార్టీ కార్యకర్తలతో కలిసి అయన ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్ రావు అత్యధిక మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం అమ్మ వారి ఆలయం నుఉడి ప్రచార కార్యక్రమం ప్రారంభించినారు.పార్టీ కార్యకర్తలతో కలిసి కూరాకుల చిన రామయ్య గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను,పార్టీ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూమీ అమూల్యమైన ఓటును కారు గుర్తు పై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్ రావు ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరినారు.సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందించి కారు గుర్తు పై ఓటు వేయాలని ఓటర్ల ను అభ్యర్థించారు.ఉత్సాహంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్బంగా కూరాకుల చిన రామయ్య మాట్లాతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, వేరే ఏ పార్టీకి ఓటు వేసిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. నియోజకవర్గంతో పాటు ,మన మండలం అభివృద్ధి భాస్కర్ రావు హయాంలో అద్భుతంగా జరిగిందన్నారు. ఈ అభివృద్ధి ఇంకా కొనసాగాలంటే భాస్కర్ రావు ను గెలిపించాలని కోరారు.ప్రజల అభివృద్ధి లక్ష్యంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని , ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టో అందుకు నిదర్శనం ఆయన వివరించారు . కనీవినీ ఎరుగని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని మరొకసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూరాకుల గోపినాథ్,బండి ఆంజనేయులు, సైదయ్య,యడ్ల అంజి, ఆనంద్,ఉల్లె%శీ%దుల వెంకన్న, చెన్నకేశు లు, పుల్లయ్య, చిన్నోడు, కొండయ్య, చింతల పెదరామయ్య, బండి అది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి



**నాగార్జునసాగర్ నవంబర్ 18 మనం న్యూస్:** నాగార్జున సాగర్ నియోజకవర్గం కుందూరు జయవీర్ సమక్షంలో 9 వార్డ్ కౌన్సిలర్ ఈర్లరామకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కాంగ్రెసు పార్టీ వీడి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరాయి. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నందికొండ మున్సిపాలిటీ మసీదు రాము ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మరియు తోటి సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నీ వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బత్తుల గోవిందు, దాసరి హనుమంతు పున్న వెంకటేశ్వర్లు గడ్డ మీద రవి, పి. ఆనంద్ పాల్ మసీదు మధు, కొరడాల రామాంజనేయులు, తమ్మిశెట్టి నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు

**– పోలీసు అబ్జర్వర్ డిఐజి విపుల్ కుమార్**



**బీబీనగర్: నవంబర్18, (మనం న్యూస్) :** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన పోలీసు అబ్జర్వర్ డిఐజి విపుల్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను స్థానిక సీఐ సత్యనారాయణ, ఎస్సై యుగెందర్‌గౌడ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి

**– కిట్స్‌లో ఘనంగా బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం వేడుకలు**

**– సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలి**



**కోదాడ,నవంబర్ 18(మనం న్యూస్)**సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గద ర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీ రింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనా రాయణ అన్నారు.శనివారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యా సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కళాశాల నుండి అనేకమంది సీనియర్లు ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. జూనియర్ లు సీనియర్ ల నుండి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. జూనియర్ లకు సీనియర్ లు మనో ధైర్యాన్ని కల్పించాలన్నారు.కళాశాల యజమాన్యం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుం ది అన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పొతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో అన్ని ప్రమాణాలు ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ పిగాంధీ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తేవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి లు ఎన్. రమేష్ స్రవంతి,నరేష్ రెడ్డి, జనార్దన్,ఎజాజ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గడ్డం అమృతమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి నవంబర్ 18(మనం న్యూస్):** చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి మాతృమూర్తి గడ్డం అమృతమ్మ (మా అమ్మమ్మ) మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం వర్కాల గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రజల పక్షాన కొట్లాడే నేత రంగన్నను గెలిపించండి..!

**– సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు,**

**మాజీ ఎంపీ విజయన్ రాఘవన్**

**మిర్యాలగూడ నవంబర్ 18 (మనం న్యూస్) :** నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడే పేదల మనిషి రంగన్నను గెలిపించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ విజయన్ రాఘవన్ కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ మండలంలోని గూడూరు లక్ష్మీపురం గ్రామాలలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతాంగ, ఉద్యోగ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. రంగన్న లాంటి నాయకులు




అసెంబ్లీలో ఉండాల్సిన అవసరముందన్నారు. సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ డబ్బు ప్రలోభాలకు గురికాకుండా అందరి కోసం పనిచేసే లీడర్లు గెలిపించాలని కోరారు. కార్మికులు, రైతులు, కూలీల కోసం పనిచేస్తామన్నారు. చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పల్నాడు రాజకీయం చేస్తారన్నారు. నియోజకవర్గ ప్రజలు తను అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రమ, జ్యోతి, ఎంవి రమణ, డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశు రాములు, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్, వదూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ దాడులు ముమ్మాటికి ప్రతిపక్షాల కుట్రే..!




**–ప్రజల ఆదరణను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయి..!**

**–ఐటి దాడులతో మిల్లర్లు రైతుల ధాన్యం కొనట్లేరు..!**

**మిర్యాలగూడ నవంబర్ 18 (మనం న్యూస్):** ఆయకట్టు రైతాంగం ఖరీఫ్ సాగు కష్టాలను అధిగమించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్దకు చేరితే ఐటీ అధికారుల దాడుల నేపథ్యంలో రైస్ మిల్లర్లు కొనుగోలు చేసేందుకు ముందుకు రాక అన్నదాతల ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని, ఐటీ దాడులు ముమ్మాటికి ప్రతిపక్షాల కుట్రేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి మండిపడ్డారు. శనివారం జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఏఎంసీ చైర్మన్ బైరం సంపత్, మాజీ చైర్మన్ ధనావత్ చిట్టి బాబు నాయక్, వైస్ చైర్మన్ వీర కోటిరెడ్డి తో కలిసి స్థానిక పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగర్ జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులకు వరి పంట చేతికి అందే విధంగా చర్యలు చేపడితే, తీరా ధాన్యం అమ్ముకునేందుకు సిద్ధమైన రైతులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఐటి అధికారులతో పాటు ప్రతిపక్షాలు రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కర్ణాకర్‌రెడ్డి, రవీనా, సైదులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు భరోసా..!

**– ఇందిరమ్మ ఇళ్ల నుంచి అన్ని స్కీంలను ఇచ్చింది..!**

**– తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టో సంపూర్ణ అభివృద్ధికి నిదర్శనం..!**

**– కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 18 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించిందని మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం దామరచర్ల మండలంలోని రామోజీ తండా, ధన్య తండా, మాన్ తండా, బెట్టే తండా ఇతర ప్రాంతాల్లో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలతో విసుగు పుట్టి, ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే తప్ప బీఆర్ఎస్ పాలనలో ఇచ్చింది ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాల సంపూర్ణ అభివృద్ధికి నిదర్శనంగా కనిపిస్తుం దన్నారు. నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, సైదా నాయక్, నాగునాయక్ ఉన్నారు

## వెంకటేశ్వరనగర్ (మాల్)లో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం



**చింతపల్లి నవంబర్ 18 (మనం న్యూస్):** సిపిఐ, తెదేపా బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఈసారి కెసిఆర్ కు ఓటు వేస్తే గ్రామాలలో ఉండే భూములన్నీ కబ్జాలు చేసి ప్రజలను అయోమయ స్థితిలో తీసుకెళ్లే ప్రయత్నం ఉంటుందన్నారు. కుటుంబ పరిపాలనకు చరమగీతం వాడాల్సిన సమయం ఆసన్నమైందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో కేవలం అధికార పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. నేనావత్ బాలునాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించి రామరాజ్యం తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రస్తుతం బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, జగదీష్, మండల కార్య నిర్వహణ అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, ఇమ్రాన్, రహీమ్, కడారి జంగయ్య, సురిగీ వెంకటయ్య, అల్వాల జంగయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముడిగా మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటి శివ, మొగుతాల మహేష్, పాలకుర్ల రాజు, వార్డు సభ్యుడు బాణాల దయాకర్, బాదేపల్లి శ్రీకాంత్ గౌడ్, స్వామి, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,నవంబర్ 18(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మాయమాటలకు గురిచేసి మోసం చేస్తుందని కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునగాల మండల పరిధిలోని మాధవరం,ఈదూలవాగు తండ,నెలమర్రి, వెంకట్రాంపురం వివిధ గ్రామాల మీదుగా ప్రచారం నిర్వహించిన కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు.ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందన్నారు.గ్రామాలలో రౌడీ రాజకీయాలు చేసింది కాంగ్రెస్ కాదా అన్నారు.పచ్చని సంసారంలో పగలు ద్వేషాలు నింపినది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.60 ఏళ్ళల్లో జరగని అభివృద్ధి గత పదేళ్లలో జరిగిందన్నారు.ప్రతిదళిత కుటుంబానికి దళిత బంధు వచ్చేవిధంగా చూస్తానన్నారు.ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి గృహలక్ష్మి ద్వారా రేపు సంక్రాంతికి దగ్గరుండి ముగ్గు పోయిస్తా అన్నారు.ఈ నెల 30 వ తారీకు జరగపోయే ఓట్లనాడు కార్ గుర్తు పై ఓటేసి పైన కేసీఆర్ ను,కోదాడలో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపియ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైళ్లకు మద్దతుగా గడపగడపకు గులాబి సేన





**బీబీనగర్: నవంబర్18, (మనం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలంలో పైళ్ల శేఖర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శనివారం అన్నంపట్లలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బీబీనగర్ లో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్, భట్టుగూడెంలో సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, రాఘవపురంలో బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బుయ్య కిషోర్ గౌడ్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మణపల్లిలో పార్టీ సీనియర్ నేత దేవేందర్ రెడ్డి, తూపెల్లి కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురకంటి సుధాకర్ రెడ్డి, పెరుమాండ్ల అమరెందర్, కొండమడుగు వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో పైళ్ల శేఖర్ రెడ్డిని అసెంబ్లీకి పంపాలని కోరారు.

## పింగల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన 50 మంది యువకులు

**బీబీనగర్: నవంబర్18, (మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, పట్టణ శాఖ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్, పింగలన్న సేవాదళ్



అధ్యక్షుడు మొయిన్, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఎలుగల నరేందర్, నాయకులు బొర్ర వెంకట్ రెడ్డి, కుశంగల మురళి, కుశంగల రాము, అస్లాం, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 18 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలం పల్లెర్ల గ్రామం నుండి స్థానిక జడ్పీటీసి కొడిత్యాల నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం పల్లెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ వస్తుప్పుల అంజయ్య, ఎస్ఎంసి చైర్మన్ వస్తుపూల స్వామి, బిఆర్ఎస్ నాయకులు వస్తుప్పుల ఐలయ్య, మేడి కరుణాకర్, వస్తుప్పుల ఎల్లయ్య, సీపీఎం నాయకులు సంగపాక స్వామి, అంబోజు స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్, రాజకీయ విశ్లేషకులు కానుకుంట్ల సారయ్య, బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటిసి నరేందర్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మడం లేదని, హామీలే తప్ప అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వైపల్యం చెందిందని అన్నారు. ఆలేరు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని అని ధీమా వ్యక్తం చేశారు. ఇది ఆరంభం మాత్రమే రేపటి నుంచి రెగ్యులర్ చేరికలు ఆత్మకూరు మండలం వివిధ గ్రామాల నుంచి వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకొల హనుమంతు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి యూత్ అధ్యక్షులు కన్నవేని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తుప్పుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ:అన్నెపర్తి యాదగిరి



**చండూరు నవంబర్ 17 (మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని, ఈ రాష్ట్రంలో మరియు మునుగోడులో బి ఆర్ యస్ విజయకేతనం ఎగురవేస్తుందని బి ఆర్ యస్ నాయకులు అన్నెపర్తి యాదగిరి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని నాలుగేండ్లు యం యల్ ఏ గా ఉండి మునుగోడు ప్రజలకు చేసిందేమీ లేదని, మళ్లీ గెలిస్తే ప్రతిపక్ష సభ్యునిగా చేసేదేమీ లేదని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి పల్లె బాగుపడాలంటే.. బి ఆర్ యస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేకపోతే అభివృద్ధి కుంటుపడుతుందని మరో పదేళ్లు వెనకకు పోతామని, ప్రజలు ఆలోచించి బి ఆర్ యస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. రోజు రోజుకూ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందని, కాంగ్రెస్ అభ్యర్థి మొఖం లో ఓటమి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. యాభై వేల ఓట్ల మెజారిటీతో బి ఆర్ యస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపిన సీపీఐ పార్టీ



**నకిరేకల్, నవంబర్ 18,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ ముఖ్యనాయకుల సమావేశాన్ని శనివారం నాడు సీపీఐ నాయకులు నిర్వహించగా,ఈ సమావేశంలో రానున్న ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..!

**- ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న భాస్కరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..!**

**- బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ**

**మిర్యాలగూడ నవంబర్ 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని ఇక్కడ ప్రజల ఆకాంక్షల మేరకు మాట్లాడి సాధించిన సీఎం కేసీఆర్ పాలనలో స్థిరమైన ప్రణాళికతో కూడిన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలయ్యాయని, బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని 38వ వార్డు పార్టీ ఇంచార్జ్ పెరుమాళ్ల జోజి ఆధ్వర్యంలో వినోభా నగర్, ముత్తిరెడ్డి కుంట ల నుంచి సిపిఎం, కాంగ్రెస్ లకు చెందిన యువత, కార్యకర్తలు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014 కు ముందు అభివృద్ధికి నోచుకోని మిర్యాలగూడ



నియోజకవర్గంలో ఈ బీఆర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ముత్తిరెడ్డి కుంట, నాగార్జున నగర్ లో నల్లమోతు భాస్కరరావు సతీమణి జయ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి సంజాత, బల్లెంల అయోధ్య, మట్టయ్య, చంటి, చిన్నప్ప



తదితరులున్నారు.

**కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక..!**

టిపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ లో చేరారు. పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## మాల్‌లో జోరుగా సాగుతున్న భాజాపా నాయకుల ప్రచారం

**- కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం**



**చింతపల్లి నవంబర్ 18 (మనం న్యూస్):** భాజాపా బలపరిచిన దేవరకొండ నియోజకవర్గ అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ భాజపా నాయకులు శనివారం వేంకటేశ్వరనగర్ (మాల్) లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..... హిందూ ధర్మ పరిరక్షణ కోసం కేవలం బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా సీనియర్ నాయకులు ముడిగ వెంకటయ్య, పోలపల్లి రాంనగర్ గ్రామ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి, సంద పట్ల రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, గోవిందరాజు, పల్లపు శ్రీనివాసు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం



**ఆత్మకూర్ (ఎం), నవంబర్ 18 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రహీంఖాన్ పేట గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు రహీంఖాన్ పేట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోరే బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మంత్రిగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సుదగాని లింగం, బి ఆర్ ఎస్ మండల పార్టీ కార్యదర్శి మల్లెల పర్వతాలు, బి ఆర్ ఎస్ యూత్ నియోజకవర్గ కార్యదర్శి బండి నరేష్, ఆవుల మల్లయ్య, దుంప పరుశురాములు, కడ్రీ ఐలయ్య, దుంప యాదగిరి, సోము కోటయ్య, కప్పే వెంకన్న, యముడాల ఆంజనేయులు, వలందాస్ మధు, గురుకు యాదగిరి, తాళ్లపల్లి సాయి, కోటిలింగం ప్రభాకర్ రెడ్డి, బూడిద లింగం, బూడిద కుమార్, బూడిద ఎల్లయ్య, ఆంజనేయులు, కడ్రి నరసయ్య, గంజి రాములు, జిట్ట సాయి, పల్లపు వెంకన్న, దుంప రవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం**



**నకిరేకల్, నవంబర్ 18,(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను శనివారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్%డ% మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్ తో కలిసి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ గా మన నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన చామల శ్రీనివాస్ ఉండడం మనకెంతో గర్వకారణం అని తెలిపారు. ప్రజల జీవితంలో వెలుగులు నింపేలా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉండడం చాలా సంతోషదాయకమని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసినా అనంతరం కేసీఆర్ మైండ్ బ్లాక్ అయింది అని విమర్శించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను చూసి ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ సగం ఖాళీ అయింది అని, అధికార అహంకారంతో విర్రవీగుతున్న బిఆర్ఎస్ పార్టీకి ఈ మేనిఫెస్టో ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెపుతారు అని అన్నారు. తెలంగాణ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని అప్పుల పాలు చేసిందని విమర్శించారు తెలంగాణలో మొట్టమొదటిగా ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ అని ఎదురు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్,మాజీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంభయ్య,ప్రజా ప్రతినిధులు,స్థానిక కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# గోమాత గెలుపు దేశానికి మలుపు



**-గోమాతతోనే పర్యావరణ అభివృద్ధి**

**-యువతులసి పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి శివకుమార్**

**మునుగోడు నవంబర్ 18(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని యుగతులసి పార్టీ ఆఫీసు లో శనివారం రోజున పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి శివకుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం ప్రచారానికి బయలుదేరిన వాహనాలను పార్టీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోమాత తోనే దేశానికి అభివృద్ధి ఆరోగ్యం, ఆర్థికం, ఆనందం, ఆధ్యాత్మికం జరుగుతుందని పర్యావరణానికి ఏ ఆటంకం కలగకుండా ఉంటుందని అని అన్నారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా యుగ తులసి పార్టీకి ఓటు వేయాలని గోమాతను రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఉప్పునూతల ఉపేందర్, ప్రవీణ్, సుధాకర్, సంగమేశ్వర చారి, రామచంద్రయ్య, ఆయుబ్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మోసకారి... దళితులను మోసం చేశాడు

- **రేవంత్ రెడ్డి సీఎం, బీర్ల ఐలయ్యను గెలిపించి అలేరును అభివృద్ధి చేసుకుందాం: మోత్కుపల్లి నర్సింహులు**
- **ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిసా: బీర్ల ఐలయ్య**





**యాదగిరిగుట్ట, నవంబర్ 18 (మనం న్యూస్)** దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులందరికీ దళిత బంధువులు ఇస్తానని మోసపూరిత వాగ్దానాలతో దళితులను కేసీఆర్ మోసం చేశాడని మాజీ మంత్రి సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నరసింహులు అన్నారు. యాదగిరిగుట్టలో బీర్ల ఐలయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఉద్యోగ నియామకాలు లేవని, గ్రూప్ వన్ గ్రూప్ టు ఎగ్జామ్ లోప భూయిష్టంగా పెట్టి గ్రూప్ వన్ గ్రూప్ టూ లను రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని నిరుద్యోగులు, విద్యావంతులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగిరేంతవరకు విశ్రమించనని అన్నారు. బీర్ల ఐలయ్య తనకు తెలుసునని పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేశాడని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుకన్నుగా నిలిచిన బీర్ల ఐలయ్యను ప్రజలు గెలిపించుకోవాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎలాంటి పదవిలేనప్పుడే ఎన్నో సేవ, సామాజిక కార్యక్రమాలను చేశానని పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తనకు ఒక్క అవకాశం ఇస్తే ఆలేరును సస్యశ్యామలం చేస్తానని అన్నారు. మోత్కుపల్లి నరసింహులు తనకు గురువు లాంటి వాడని ఆయన సూచనలు సలహాల ప్రకారం ప్రజల ముందుకు వెళతానని అన్నారు. అలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపుకోసం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు రాక తో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రపక్షాల నాయకులు కలసి మోత్కుపల్లి నర్సింహులు గారిని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎం కావడం ఖాయమన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కి బీర్ల ఐలయ్య కు ప్రజలంతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. పథకాల పేరుతో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించాడు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సిపిఐ వెన్నుదన్నుగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. టిడిపి బీర్ల ఐలయ్యకు వెన్నుదన్నుగా నిలుస్తుందని రేగు బాల్ నరసయ్య అన్నారు......ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంచ వీరారెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోరాటాల వారధి సిపిఎంకు మద్దతు ఇవ్వండి

**- దోనూరి నర్సిరెడ్డినిఅత్యధిక మెజారిటీతో గెలిపించండి**



**మనం న్యూస్ నాంపల్లి** ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అత్యధిక మెజారిటీతో వేసి గెలిపించవలసిందిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలి అని ఈరోజు నాంపల్లి మండలంలో మేళ్ళవాయి,కేతేపల్లి, నాంపల్లి పెద్దాపురం నరసింలగూడెం, గ్రామాలలో ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న రాజగోపాలరెడ్డి ఎర్ర జెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు సంగారెడ్డిలో సిపిఎం ఆఫీస్ కి వెళ్లి ఓట్లు వేయమని అడగడం ఏమిటని ప్రశ్నించారు. కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల హక్కుల కొరకు పోరాడింది కమ్యూనిస్టులేనని గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చింది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను బే శరత్ గా ఉపసంహరించుకొని రైతు పోరాటాల ఎదుట ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కై త్రాగునీటి కై పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లె వెంకటయ్య, ముఖేష్, కొమ్ము వెంకటయ్య, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం

**-కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుకై కృషీ**

**-అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**



**మునుగోడు నవంబర్ 18(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని దళితవాడలో 1,2 వ వార్డులో శనివారం రోజున కాంగ్రెస్ నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటా వాడ వాడ తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రజలకు 6 గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారబోయిన రవి ముదిరాజ్, చాపల శ్రీను, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్, నరసింహ, జిట్టగోని యాదయ్య, బీసం విజయ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా కొనసాగుతున్నచేరికలు

**- నాంపల్లి మండలంలో బీఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ**

**- నాంపల్లి జెడ్పిటిసి ఏవీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు**



**మనం న్యూస్ నాంపల్లి:**నాంపల్లి మండలం దేవత్ పల్లి, గట్లమల్లేపల్లి, మెల్లవాయి గ్రామాలలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నాంపల్లి జెడ్పిటిసి ఎవిరెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీసుకునే అవకాశం మన ముందుకు వచ్చింది. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు పలువురు ఆకర్షితులై భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారానే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. చెయ్యి గుర్తుకు ఓటేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**మునుగోడు నవంబర్ 18(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామానికి చెందిన కోమ్ము రాములు శుక్రవారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, గుర్రం యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు, వార్డు మెంబర్లు, రెడ్డి మల్ల రామ్ శంకర్, ఉడుత శ్రీశైలం, సంపంగి నరసింహ, గుర్రం జానీ, ఉడుత గణేష్, ఉడుత నాగరాజు, యంపల్ల శంకర్, ఉడుత బుచ్చయ్య, కుటుంబ సభ్యులు కొమ్ము మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జాతీయ పురస్కారం అందుకోన్న నాగార్జున నవీన్ శర్మ



**చిట్యాల, నవంబర్ 18(మనం న్యూస్):** చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన నాగార్జున నవీన్ శర్మ హైదరాబాదులోని చిక్కడపల్లి ప్రాంతానికి చెందిన త్యాగరాజ గాన మహాసభలో విశ్వకర్మ జాతీయ పురస్కారం అందుకోవడం జరిగింది. పురోహిత్యంలో తను అందించిన సేవలకు గాను తనకు జాతీయ అర్చక పురోహిత స్వర్ణ నంది పురస్కారం వరించింది. తను చేసిన సేవలను గుర్తించిన జాతీయ సంస్థ ఆధ్వర్యంలో నవీన్ శర్మ ఈ పురస్కారమును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి సొసైటీ నాయకులు పాల్గొనడం జరిగింది. మరియు నవీన్ శర్మ శిష్య బృందం గట్టోజు హరిబాబు చారి, గట్టోజు రామాచారి, శ్రీకాంత్ చారి సీనియర్ పురోహితులు ఉత్తర పల్లి నరసింహ చార్యులు, మరియు బ్రహ్మచారి పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయండి

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చినరామయ్య**



**అడవిదేవులపల్లి, నవంబర్ 18, (మనం న్యూస్ )** పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు గెలుపు కొరకు 20వ తారీకునసోమవారం నాడు మిర్యాలగూడ లో ప్రచారం నిర్వహించడానికి వస్తున్న ఐటి, పురపాల కశాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో ను విజయవం తం చేయాలని అడవిదేవులపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల చినరామయ్య నాయకులు, కార్యకర్తలు, మేధావులను,మండల ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం లో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి మధ్యాహ్నం ఒంటిగంటకు చేరుకొని పట్టణంలో రోడ్ షోలో పాల్గొంటారని తెలిపారు అక్కడ జరిగే రోడ్ షోలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. కావున కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని కోరారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ సోదరీమణులు ఇంటింటా ప్రచారం



**వలిగొండ, నవంబర్ 18 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం వలిగొండ మండల కేంద్రంలో అనిల్ కుమార్ రెడ్డి సోదరీమణులు విజయలక్ష్మి, ఝాన్సీలక్ష్మి ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గడప గడపకు వారు ప్రజలకు వివరించారు. అంతేగాక అనిల్ కుమార్ రెడ్డి చేసిన సేవలను కూడా వారు ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకెళున్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికుడైన అనిల్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్, రాపోలు శ్రీనివాస్, బొల్లు శ్రీను, సుంకి వెంకన్న, సత్తయ్య, ఎండి సందాని, గోవర్ధన్, రేగు మల్లికార్జున్, కృష్ణ, మాధురి, సారమ్మ, రాజేశ్వరి, కీర్తి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండలంలో కారు జోరు ... భగత్ హెూరు



**మాడుగులపల్లి నవంబర్ 18 (మనం ప్రతినిధి)** నాగార్జున సాగర్ నియోజకవర్గం పరిధిగల మాడుగుల పల్లి మండలంలోని ధర్మపురం గోపాలపురం మాచనపల్లి కేశవపురం నాన్నపురం గారకుంట పాలెం కనేకల్ గ్రామాలలో ఎన్నికల ఇంచార్జు ఎమ్మెల్సీ కోటిరెడ్డి,ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్ లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి కోలాట బృందాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి,ఎంపీపీ పోకల శ్రీ విద్యా రాజు,లెల్ల పిచ్చిరెడ్డి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,యాదగిరిరెడ్డి, వెంకన్న అనిత, వెంకన్న సరిత,ఎంపీటీసీ నరేందర్ రజిత, పగిళ్ల సైదులు, జంజిరాల దిలీప్,దర్శనం శ్రీను, కాకునూరి వెంకన్న, తవిటి సైదులు, కన్నబోయిన నాగరాజు యాదవ్, కొండల్, వెంకన్న, నాగరాజు,దర్శనం నాగయ్య,పలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



**హుజూర్నగర్, నవంబర్ 18,** హుజూర్నగర్ పట్టణంలోని పలు వార్డులలో,బూత్ లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమక్కుమారెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరుతూ శనివారం 221వ బూత్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ దొంతగాని పద్మల ఆధ్వర్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హమీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్ కుమార్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. , 214 బూత్ లో అ ప్రభాకర్ రెడ్డి, 223 బూత్ లో ఎండీ, అజీజా పాషా, 229బూత్ కోలపూడి యోహాన్, ఎస్కే. మోయిన్, అజ్జు, చెక్కరాల లక్ష్మణ్, భాషా, నాగమణి, స్వాతి, వీరబాబు, నుర్జహాన్, బూత్ లో బంటు సైదులు ఆధ్వర్యంలో రామకృ దుగ్గి సైదులు, కాంతయ్య, వేముల నరేష్, 210బూత్ లో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, యడ్ల విజయ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయాలంటే కెసిఆర్ దోచుకున్న అక్రమ సొమ్ము చాలు

- ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు భూములు ఇస్తే కెసిఆర్ ప్రభుత్వం లాక్కుంటుంది
- దత్తత తీసుకుంటానన్న ... జండుబాం పెట్టుకొని ఏడ్చిన మళ్లీ నమ్మొద్దు
-నల్లగొండ నియోజక వర్గ అభివృద్దే నా ధ్యేయం
-కాంగ్రెస్ వస్తే ప్రజా పాలన అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీయస్సీ
- తిప్పర్తి మండలంలో జరిగిన ప్రచార



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ-నవంబర్ 17(మనం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో ఆరు గారంటీలను అమలు చేయాలంటే కెసిఆర్ దోచుకున్న సొమ్ము చాలు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం తిప్పర్తి మండలంలోని పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం, సోమోరిగూడెం, వెంకటాద్రి పాలెం, గడ్డి కొండారం, జంగారెడ్డిగూడెం, మర్రిగూడెం, ఇండ్లూరు గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చి 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షనరవేర్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం తప్ప ప్రజలు ఎవరూ బాగుపడలేదు. రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన సాగిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నాంపల్లి మండలం జిల్లా కేంద్రం చేస్తే అభివృద్ధి చెందుతుంది

- గాలెంక విజయ్ కుమార్
- ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సీరియల్ నెంబర్: 24 ,కెమెరా గుర్తుకే మన ఓటు



**మనం న్యూస్ నాంపల్లి** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే నాంపల్లి మండలాన్ని జిల్లా కేంద్రం చేసినప్పుడే అభివృద్ధి చెందుతుందని మునుగోడు నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి గాలెంక విజయ్ కుమార్ అన్నారు. దశాబ్దాలు గడుస్తున్న రాజ్యాంగం అమల్లో ఉన్న ఓటు వేసే ప్రజల్లో మార్పు రావాలి అన్నారు. ఎంతో కష్టపడి అప్పులు చేసి పిల్లల భవిష్యత్తు బాగుండాలని చదివిస్తే ఆ చదువు ఒక దగ్గర ఆగిపోయి పై చదువులు చదవలేక వారి జీవితాల్లో చీకటి నిండి భవిష్యత్తుపై భరోసా లేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలారా ఆలోచించి ఓటు వేయండి ఈరోజు ఎలక్షన్ అనగానే బిర్యాని, బిరు, కోటర్ సీసా 500 రూపాయలు వెయ్యి రూపాయలు కోసం మీ కుటుంబాలు ఆగం చేసుకోకండి. గత ప్రభుత్వాలు నాయకులు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే మీకోసం 24 గంటలు కష్టపడి పనిచేసే నాయకునిగా మీ ముందుకు వస్తున్నాను మునుగోడు నియోజకవర్గం ప్రజలు అత్యధిక మెజార్టీ ఓటు వేసి ఆశీర్వదించాలని నీ పాదాలకు 1000 కోట్ల నమస్కారం అన్నారు. జెండాలు ఎజెండాలు మన జీవితాల్లో మార్పులు తీసుకురావు నిజాయితీగా మన కోసం పనిచేసే నాయకుని మనం ఎన్నుకుందాం. ఎలక్షన్ కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సభలు పెట్టడం డీజిల్ సౌండ్ బాక్స్ పెట్టడం మునుగోడు ప్రజల కోరిగేది ఏమీ లేదు అన్నారు ఎలక్షన్ కోసం ఖర్చు పెట్టే డబ్బు మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు మండలం, నాంపల్లి మండలం ,మర్రి గూడ మండలం,,చండూరు మండలం ,గట్టుప్పల్ మండలం నారాయణపురం, మండలం, చౌటుప్పల్ మండలం, కారణం ఏ రాజకీయ పార్టీ కోట్లు ఖర్చు పెట్టి ఓట్లు వేసుకునే నాయకులు ఓటు అమ్ముకునే ఓటరుద ఆయన ప్రశ్నించారు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చేయాలంటే ఉప ఎన్నికల్లో కూడా చేయొచ్చు ఎప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి చందముల మిగిలిపోయింది. రాజకీయమంటే సేవ సేవ చేయాలని నాయకులు ఏమి ఆశించరు నిజాయితీగా ఓటు అడుగుతారు పార్టీలు ఆర్భాటాలతో కోట్లు ఖర్చుపెట్టి సభలు పెట్టి వేల కోట్లు సంపాదించడం కోసం ఎదురు చూస్తారు ఆలోచించి ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**భువనగిరి, నవంబర్ 18 (మనం న్యూస్):** పట్టణంలోని కాంగ్రెస్ ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల వినోద్ కాంగ్రెస్ పార్టీ నీ వీడి శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోచేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఊదరి సతీష్ యాదవ్, కుతాడి సురేష్, వల్లపు విజయ్, యాట కుమార్, శివ తదితరులు ఉన్నారు.

## సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మీ ప్రచారం



**హుజూర్ నగర్,నవంబర్18, మనంన్యూస్:** హుజూర్నగర్ నియోజకవర్గం సీపీఎం పార్టీ అభ్యర్థి మల్లు లక్ష్మి గారు హుజూర్నగర్ టౌన్ ఒకటో శాఖలో విస్తృత ప్రచారం చేస్తున్నారు ఆ సందర్భంగా వ్యవసాయ కార్మికులకు ఉద్దేశిస్తూ వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సప్తసభలలో కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే లేకపోవడం వల్లనే సమస్యలు పరిష్కారం లేదన్నారు అందుకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి మహిళ అభ్యర్థిగా పంపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కారానికి పోరాటం చేస్తానని.మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శీలం శ్రీను , తురక వీరయ్య ,దుర్గ, వెంకన్న, నిన్నమ్మ, సావిత్రమ్మ ,అత్తమ్మ ,నందిని, ప్రియాంక, పద్మ, జ్యోతి ,రమణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గరీబ్ బతుకులకు భరోసా ఇచ్చిన కేసిఆర్ని

**మాడుగులపల్లి నవంబర్ 18 (మనం ప్రతినిధి):** రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం వినూత్న పథకాలను అమలు చేసి గరీబ్ బతుకులకు భరోసా ఇచ్చిన నవాబ్ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శిరోధార్యం అని మాడ్గులపల్లి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాసీం షేక్ ఇమామ్ అలీ, అన్నారు.శనివారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గెలుపు కోసం మైనార్టీలతో కలిసి ఇంటింటిప్రచారంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంభీ,ఖాదర్ భీ,జాన్ భీ,ఉస్సేన్ భీ,ఆబ్జాల్ బీ తదితరులు పాల్గొన్నారు.